Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, అక్టోబర్ 14, 2024 | సంపుటి - 20 | సంచిక 20 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## బంగాళాఖాతంలో అల్పపీడనం!



న్యూఢిల్లీ : బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆంధ్రప్రదేశ్ కు భారీ వర్ష సూచన చేసింది.

2లో






# ధాన్యం 'కొలత'లతో కొత్త చిక్కులు!

- గింజను బట్టి బోనస్‌కు ఎంపిక
- నిరంతర పర్యవేక్షణకు కమిటీలు
- ధృవీకరణలో ఈక్రాప్ పత్రాలే ప్రామాణికం
- ఒకటికి రెండు సార్లు గింజల పరీక్ష



హైదరాబాద్: వ్యవసాయరంగంలో అధునాతన సాంకేతిక అందుబాటులోకి వస్తున్నా వాటి పట్ల రైతుల్లో అవగాహణ కల్పించటంలోనే తగిన వేగం అందుకోలేక అధికార యంత్రాగం ఆపసోపాలు పడుతోంది. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు అందించటంలో వెనుకబడుతోంది. రాష్ట్రంలో తొలిసారి ధాన్యం గింజల కొలతల ప్రక్రియ రైతుల్లో భయాలను పుట్టిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో నేలల స్వభావం ,వాతావరణం తదితర అంశాల వల్ల ధాన్యం గింజ సైజులో కొద్దిగా మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని , అటువంటి రకాలను సన్నధాన్యంగా గుర్తించకపోతే నష్టపోతామన్న సందేహాలు రైతులనుంచి వ్యక్తమవుతున్నాయి. బియ్యం గింజల కొలతల ప్రక్రియ పట్ల వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖలకు చెందిన వాటిలో 2లో



## వరంగల్-హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ : దసరా పండుగ నేపథ్యంలో టోల్‌గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముగియడంతో పల్లెలకు తరలిన ప్రజలు హైదరా బాద్ బాట పట్టారు. కాగా, యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడురు టోల్ గేట్ వద్ద సాంకేతిక లోపంతో లోపం ఏర్పడింది. దీంతో వరంగల్-హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**ఎన్సీపీ సీనియర్ నేత, మహరాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సిద్దిఖీ హత్యపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సిద్దిఖీ కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ హత్య మహారాష్ట్రలో శాంతిభద్రతల క్షీణతకు నిదర్శనమని అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.**

న్యూఢిల్లీ : బాబా సిద్ధిఖీ శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. బాంద్రాలోని తన కుమారుడి కార్యాలయంలో ఉండగా గుర్తు తెలియని ముగ్గురు దుండగులు ఆయనపై కాల్పులు జరిపి పారిపోయారు. అప్రమత్తమైన ఆయన భద్రతా సిబ్బంది, కుటుంబ సభ్యులు హుటాహుటిన ముంబైలోని లీలావతి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సిద్ధిఖీ కన్ను మూశారు. అయితే కాల్పులకు పాల్పడ్డ వారిలో 2లో

## ఏపీ సీఎం చంద్రబాబుపై ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం



**ఏపీ సీఎం చంద్రబాబుపై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్‌పై క్రమశిక్షణ చర్యల పేరుతో ఏపీ ప్రభుత్వం దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.**

హైదరాబాద్ : సునీల్‌కుమార్ ట్విట్టర్‌లో పెట్టిన పోస్టులో తప్పేముందని ప్రశ్నించారు. మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అని అనడం సర్వీస్ రూల్స్ ఉల్లంఘన ఎట్ల అవుతుందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ను మళ్లీ చదవాలని.. అప్పుడైనా విషయం అర్థమవుతుందేమోనని విమర్శించారు. ఇలాగే మీ దాడులు కొనసాగితే అఖిల భారత సర్వీసు అధికారులు ఎవరూ కూడా ప్రజలకు సేవ చేయడానికి ఆసక్తిని చూపించరని అన్నారు. అనుభవజ్ఞుడైన 2లో

## మండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి నియామకం రాజ్యాంగ విరుద్ధం

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



2లో

హైదరాబాద్ : శాసనమండలి చీఫ్ విప్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని ఎలా నియమించారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు..

భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ ప్రాంతం ఆయిల్ పామ్ సాగుకు అనువైన ప్రాంతమని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

2లో





## తెలంగాణ ఉద్యమంలో అందరినీ కలిపిన 'అలయ్ బలయ్'

హైదరాబాద్ : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమంలో అందరూ ఒక తాటికి వచ్చి కలిసి పని చేసేందుకు ఉపయోగపడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అలయ్ బలయ్ స్ఫూర్తితోనే తెలంగాణ జేఏసీ ఏర్పాటు అయిందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు రాజకీయ నాయకులు విడివిడిగా ఎవరికీ వారు కార్యక్రమాలు నిర్వహించుకునే వారని తెలిపారు. కానీ అలయ్ బలయ్‌తో గవర్నర్ దత్తాత్రేయ అందర్నీ ఒక తాటిపైకి తీసుకు వచ్చారన్నారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలయ్ బలయ్ కార్యాక్రమం తెలంగాణ సంస్కృతిని కాపాడే మంచి కార్యక్రమం అని ఆయన అభివర్ణించారు. గత 19 ఏళ్ళ నుంచి ఈ కార్యక్రమాన్ని గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహిస్తున్నారన్నారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించటం నిజంగా అభినందనీయమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మిగతా 2లో



## కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి..



### ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే..
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

కలుషిత తాగునీరు తాగి సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు మరణించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతపై మండిపడ్డారు. తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసిందని తెలిపారు.

హైదరాబాద్ : కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్రమంతటా తాగు నీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును కూడా రేవంత్ సర్కార్ సరిగ్గా నిర్వహించలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవన్‌రావుపేటలో కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చికిత్స పొందుతున్నవారికి తగిన సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకరమైన ఘటనలు తెలంగాణలో మరెక్కడ జరగకుండా చూసుకోవాలన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట గ్రామంలోని బీసీ కాలనీలో కొద్దిరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. మంచి నీరు రాకపోవడంతో అందుబాటులో ఉన్న నీటినే ఆ కాలనీవాసులు తాగారు. కలుషిత నీరు తాగడం వల్ల ఆ కాలనీలో చాలామంది అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ 2లో

# ఆ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. కాగా, సిద్ధిఖీ 1999, 2004, 2009 ఎన్నికల్లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రివర్గంలో ఆయనకు చోటు లభించింది. ప్రజా సేవ చేయడంతోపాటు గ్రాండ్‌గా పార్టీలు నిర్వహిస్తారనే పేరు సిద్ధిఖీకి ఉంది. 2013లో సిద్ధిఖీ నిర్వహించిన ఇఫ్తార్ విందులో బాలీవుడ్ స్టార్స్ షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. అప్పట్లో వారి మధ్య విబేధాలు ఉండేవట. ఈ పార్టీలోనే సిద్ధిఖీ ఆ ఇద్దరు స్టార్స్‌ను దగ్గరకు చేర్చి గొడవలకు ఫుల్‌స్టాప్ పెట్టించారట.

## బంగాళాఖాతంలో అల్పపీడనం!

రేపటి నుంచి నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 14 నుంచి 16 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఏలూరు, పశ్చిమగోదావరి, పల్నాడు, ప్రకాశం, సత్యసాయి జిల్లాల్లో వానలు పడతాయని అంచనా వేసింది. ఆదివారం కోస్తాలో పిడుగులతో కూడిన వర్షం పడే చాన్స్ ఉందని పేర్కొంది. తీరం వెంబడి 55 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడనం కారణంగా నేడు తెలంగాణలోనూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కరుసే అవకాశం ఉంది.

## మండలి చీఫ్‌విప్‌గా మహేందర్ రెడ్డి నియామకం రాజ్యాంగ విరుద్ధం

రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని చెప్పేందుకు ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. పీఏసీ చైర్మన్ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారు..? ఆయనపై చైర్మన్ వద్ద ఇప్పటికే అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉంది. చైర్మన్ ఇచ్చిన బులెటిన్(మండలి చీఫ్ విప్‌గా నియమించడం) అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చింది. దీన్ని కూడా అనర్హత పిటిషన్‌లో సాక్ష్యంగా చేరుస్తాం. ఎమ్మెల్సీ హెూదాలోనే పంద్రాగస్టు, సెప్టెంబర్ 17న మహేందర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మార్చి 15 నుంచే ప్రభుత్వ చీఫ్ విప్ అని బులెటిన్ ఇచ్చారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తాం. రాష్ట్ర గవర్నర్‌తో పాటు డీవోపీటీకి కూడా లేఖ రాస్తాం.. గవర్నర్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కమ్ముతున్న వాయు కాలుష్యం

శీతాకాలం సమీపిస్తుండటంతో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మళ్లీ వాయు కాలుష్యానికి స్వాగతం ఇస్తున్నాయి. గత నెల ప్రధాని కార్యాలయం ఈ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. వాహనాల కాలుష్యంతోపాటు, రోడ్లు, నిర్మాణాల దుమ్ముధూళి, ఘనవ్యర్థాల నిర్వహణ ఇవన్నీ గత కొన్నేళ్లుగా వాయు కాలుష్యానికి దారి తీస్తున్నాయని చర్చించారు. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను మండించడం పెద్ద సమస్యగా తయారైంది. అక్టోబర్, నవంబర్ నెలలో కాలుష్యంలో 40% ఈ పంట వ్యర్థాలే కారణమవుతున్నాయి. ఈ ఏడాది పంజాబ్‌లో 19.52 మిలియన్ టన్నులు, హర్యానాలో 8 మిలియన్ టన్నుల వరి వ్యర్థాలను దగ్ధం చేస్తారని అంచనా. అయితే ఈ రెండు రాష్ట్రాలూ ఈ ఏడాది పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా నివారిస్తామని హామీ ఇచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో సుప్రీం కోర్టు ఈ పంట వ్యర్థాల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా పూర్తిగా నిలువరించాలని ఆదేశించింది. ఈ ఏడాది రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా కేంద్రం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తోంది. 2023 పంటకోతల సీజన్‌లో పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధం సంఘటనలు 2022 తో పోలిస్తే 59% తగ్గాయి. అలాగే హర్యానాలో 2023లో 40% తగ్గాయి. కానీ ఉత్తరప్రదేశ్‌లో మాత్రం పంటవ్యర్థాల దగ్ధం సంఘటనలు 30% పెరగడం గమనార్హం. ఈ సమస్య నివారణకు ఆర్థిక రాయితీలు కల్పించడం, ఇతర చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పంట వ్యర్థాలను 11.5 మిలియన్ టన్నుల వరకు దగ్ధం చేయకుండా పొలాల్లోనే వాటిని వినియోగించడం, మిగతా వ్యర్థాలను బయటకు తరలించడం చేస్తామని పంజాబ్ పేర్కొంది. దీంతో పాటు 2 మిలియన్ టన్నుల వరిగడ్డి వ్యర్థాలను ఎన్‌సిఆర్ రీజియన్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లలో మండించడానికి వినియోగిస్తున్నారు. అంటే వరిగడ్డి వ్యర్థాలను గుళికలుగా తయారు చేసి కార్బన్ వనరుగా వినియోగిస్తుంటారు. అయితే దీనికి కావలసిన యంత్రాలు రైతులకు అందుబాటులో లేవు. విద్యుత్ ప్లాంట్లలో పంట వ్యర్థాలను వినియోగించడం ఒక పరిష్కార మార్గమే అయినప్పటికీ, పొలం నుంచి పవర్‌ప్లాంట్‌కు ఈ వరిగడ్డి గుళికలను రవాణా చేసే వ్యవస్థ లేదు. పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన విధానాలు పాటించకపోవడం రైతులకు నష్టాలకు దారితీస్తోంది. సీజన్‌లో రెండు పంటలు వేస్తేనే కానీ తమకు నష్టాలు తీరవన్న ఉద్దేశంతో రైతులు వరిగడ్డిని దగ్ధం చేసి గోధుమ పంట సాగుకు సమాయత్తం అవుతుంటారు. అదే పంట వ్యర్థాల దగ్ధానికి దోహదమవుతోంది. వరికి బదులుగా పెసర వంటి పప్పు ధాన్యాల సాగును చేపట్టినా గిట్టుబాటు ధర లభించడం లేదు. అందువల్ల చేసేది లేక వరిని సాగు చేయవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. వరిగడ్డి దగ్ధం వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేస్తేనే కానీ సత్ఫలితాలు రావు. ఢిల్లీలో గత ఏడాది రికార్డు స్థాయిలో వాయు నాణ్యతా ప్రమాణాలు పడిపోయాయి. మళ్లీ గత కొన్ని రోజులుగా వాయు నాణ్యత క్షీణిస్తోంది. గత మూడు నెలల్లో మొదటిసారి ఎక్యుఐ (వాయు నాణ్యత ప్రమాణాలు) 200 నుంచి 300 మధ్యకు చేరుకుంది. ఐక్యుఎయిర్ 2023 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కాలుష్య దేశాల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. దేశంలో సగటున క్యూబిక్ సెంటీమీటర్‌కు ఎయిర్‌బోర్న్ పర్టిక్యులర్ మేటర్ (ఎం.పి) 2.5 మైక్రోగ్రామ్స్ గాను, గాఢత 54.4 మైక్రోగ్రామ్స్ గాను కొనసాగుతోంది. గాలిలో కాలుష్యానికి కారణమయ్యే వివిధ రకాల వాయువులు, రసాయనాల మిశ్రమాన్ని ఎంపిగా పేర్కొంటారు. వాయు కాలుష్యం కారణంగానే మన దేశంలో సగటున సంవత్సరానికి రూ. 2.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని నివేదికలు చెబుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో ఇది 1.36 శాతం. వాహనాల నుంచి పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, రసాయన వాయువులు, పరిశ్రమల నుంచి వెలువడే సల్ఫర్‌డైయాక్సైడ్, కార్బన్ డైయాక్సైడ్ కాలుష్యాలతో వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. పంట వ్యర్థాలను దగ్ధం చేయడంతో శీతాకాలంలో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు, గుండెజబ్బులు, అకాల మరణాలు సంభవిస్తున్నాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ప్రస్తుతం వాయు నాణ్యత పిఎంను 2.5 కంటే తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యంలో కనీసం 20నుంచి 40 శాతం వరకైనా 2026 నాటికి సాధించవలసి ఉంది. ఈ మేరకు లక్ష్యాలను సాధించకపోతే ఢిల్లీలో ఎవరూ నివసించలేని దుర్భర పరిస్థితి దాపురిస్తుంది.

# ధాన్యం 'కొలత'లతో కొత్త చిక్కులు!

ఏవి ఇంతవరకూ రైతుల్లో సరైన అవగాహన కల్పించలేకపోయాయి. రాష్ట్ర వ్యవసాయరంగం చరిత్రలో ఇప్పటివరకూ ధాన్యానికి కనీస మద్దతు ధరలు ..వాటి గ్రేడ్‌లను బట్టి నిర్ణయిస్తూ వచ్చారు. ఏగ్రేడ్ ,కామన్ గ్రేడ్ రకాలుగానే ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తూ వస్తోంది. ఏ గ్రేడ్ రకానికి కామన్ గ్రేడ్ కంటే 20రూపాయల మేరకు అధికంగా ధర చెల్లించేవారు. ఇక సన్నరకం ధాన్యం అయినా , దొడ్డు రకం ధాన్యం అయితే ఇదే గ్రేడ్‌ల కిందే కొనుగోలు జరిగేవి. సన్నరకం ధాన్యం అధికంగా ప్రైవేటు వ్యాపారులే కాస్తో కూస్తో అధికంగా ధర చెల్లించి కొనుగోలు చేస్తుండటంలో ఈ రకం ధాన్యం కూడా ధాన్యం సేకరణ కేంద్రాలకు తక్కువగానే వచ్చేది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సన్నరకాల వరిసాగును ప్రోత్సహిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సన్నరకాలు పండించే రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ రకాలకు రూ.2300 ధరను ప్రకటించింది.కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే ధరలతో కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని సేకరిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బిపిటి ,ఆర్ఎన్ఆర్, 15048, హెచ్ఎంటిసోనా , జై శ్రీరాం తదితర 33వరిరకాలను సన్నరకం ధాన్యాలుగా గుర్తించి ఆ మేరకు ఈ రకాలకు మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ ప్రకటించింది.

క్యాలిపర్స్ ద్వారా బియ్యం గింజ కొలత:
చిన్న చిన్న వస్తువుల కొలతలు నిర్ధారించే కాలిపర్స్ సాయంతో సన్నధాన్యం గుర్తింపు ప్రక్రియను చేపట్టనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.గ్రెయిన్ కాలిపర్స్ ద్వారా ఈ కొలతలను నిర్వహించనున్నారు. రైతులు బస్తాల్లో తెచ్చిన ధాన్యం నుంచి పరీక్ష నిమిత్తం పది గింజలను తీసుకుంటారు .ఈ గింజల పొట్టు తీసిన తర్వాత బియ్యం గింజను గ్రేయిన్ కాలిఫర్స్ సాయంతో కొలత వేస్తారు .గింజ పొడవు 6 మిల్లీమీటర్లు మించరాదు. అదే విధంగా గింజ వెడల్పు 2మి.మి మించకుండా ఉంటే వాటిని సన్నరకంగా పరిగణిస్తారు. బియ్యం గింజ పొడవు వెడల్పు నిష్పత్తి 2.5 కటే ఎక్కువ ఉంటే వాటికి ప్రాధాన్యత ఇస్తారు. బియ్యంలో తేమ కూడా 17శాతం లోపే ఉండాలి. ఈ పరీక్షలకు నిలిచిన ధాన్యం మాత్రమే సన్నరకంగా ఎంపిక చేసి వాటికి మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ కలిపి మొత్తం రూ.2820 ప్రభుత్వం ఆ రైతుకు చెందిన బ్యాంకు ఖాతాకే నిధులు జమ చేస్తుంది.

సమస్యల పరిష్కారిని కమిటీలు:
రాష్ట్రంలో తొలిసారి సన్న రకం ధాన్యం సేకరణను ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుండటంతో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతై వాటిని వెంటనే పరిష్కరించేందకు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. మండల స్థాయిలో కమిటీలను నియమించింది. తాసిల్దార్ , ఎంపిడివో, ఎస్ఐ, ఏఈవో, ఐకెపి ఎపిఎంవో, పిఏసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, మెప్మా సిఈవోలను ఈ కమిటీల్లో సభ్యులుగా నియమించింది. ఈ కమిటిలకు ఇప్పటికే ప్రాధమిక స్థాయిలో అవగాహణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

ఈక్రాప్ రికార్డులే ప్రామాణికం:
రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ కింద అన్ని రకాల పంటలు కలిపి మొత్తం కోటి 29లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగులోకి వచ్చాయి. ఇందులో 65.49లక్షల ఎకరాల్లో వరి సాగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతుల పంట పొలాలు పరిశీలించింది. రైతు పేరు, అధార్ నెంబర్, పొలం సర్వే నెంబర్ , సాగు చేసిన పంట, పంటలో విత్తన రకం ,విస్తీర్ణం తదితర అంశాలను ఈ క్రాప్ పోర్టల్ ద్వారా నమోదు చేశారు. రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు, వ్యవసాయ మార్కెట్లకు తీసుకుని వేళితే ముందుగా వ్యవసాయాశాఖ అధికారుల ద్వారా ఈ క్రాప్ ధృవీకరణ పత్రం తీసుకోవాలి. అందులో ఆ రైతు పంటకు సబంధించిన అన్ని వివరాలు పొందు పరిచి ఉంటాయి. ప్రభుత్వం ఖరీఫ్ ధాన్యంలో 91లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. అందులో 50లక్షల టనులు సన్నరకం ధాన్యమే వస్తుందని అంచనా వేసి ఆమేరకు కొనుగోలు ప్రణాళికలను సిద్దం చేసింది. ధాన్యం నుంచి గింజలను తీసి శాంపిల్ కింద బియ్యం గింజలను కొలిచే క్రమంలో ఈ క్రాప్ ధృవీకరణ పత్రం కూడా ప్రామాణికంగా మారనుంది. రైతులు తాము పండించిన ధాన్యం శాంపిళ్ల పరీక్షలో తేడాలు వస్తే ఒకటికి నాలుగు సార్లు ధాన్యం గింజలను పరీక్షకు పెట్టి ఈ క్రాప్ పత్రాన్నికూడా ఆధారంగా చూపాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం

అడ్మినిస్ట్రేటర్‌ను అని చెప్పుకుంటూ ఇలా దౌర్జన్యాలను నిరంతరం కొనసాగిస్తున్నందుకు విచారంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో 2021 మే 14తన తనను రాజద్రోహం కేసులో అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేశారని.. చంపేందుకు యత్నించారని ఇటీవల ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు ఇచ్చిన ఫిర్యాదును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్‌కుమార్‌తో పాటు మరికొందర్ని నిందితులుగా చేర్చి దర్యాప్తును ప్రారంభించింది. దీనిపై ఇటీవల పీవీ సునీల్‌కుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ' సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి, సాక్షాత్తూ సుప్రీంకోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా' అంటూ ఏపీ ప్రభుత్వ నిర్ణయంపై సునీల్‌కుమార్ ట్వీట్ చేశారు. సునీల్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు అఖిల భారత సర్వీస్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందకు వస్తాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని పీవీ సునీల్‌కుమార్‌పై అభియోగాలను నమోదు చేసింది.

# తెలంగాణ ఉద్యమంలో అందరినీ కలిపిన 'అలయ్ బలయ్'

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి సంబంధించిన కార్యక్రమం కావడంతో కాంగ్రెస్ పార్టీలోని నేతలమంతా తరలివచ్చినట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ఈ అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ, ఉత్తరాఖండ్ గవర్నర్, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. సమైక్యత వారధుల నిర్మాణం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. పండుగలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు సామాజిక ప్రాధాన్యత కూడా ఉందన్నారు. సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు.. ఇతరుల ఇష్టాలను సైతం గౌరవించటమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. అలయ్ బలయ్ కార్యక్రమంలో రాజకీయ నేతల సందడి.. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందనరావు తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వీహెచ్, కేకేలు విచ్చేశారు. బీఆర్ఎస్ నుంచి తలసాని, శ్రీనివాసగౌడ్, స్వామి గౌడ్ వచ్చారు. ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, ఆర్ కృష్ణయ్యలు హాజరయ్యారు. అలాగే ఏపీ మంత్రి సత్యకుమార్ సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు..

ఇకపై ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పామాయిల్ సాగు, విస్తరణ పెరుగుతుందని ఆయన చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయానికి పెద్దపీట వేసినట్లు మంత్రి చెప్పారు.తెలంగాణ రైతులు సంతోషంగా ఉండేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని, వారికి రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నామని పొంగులేటి చెప్పారు. అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు సాగు, విస్తరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. "ఆయిల్ పామ్ సాగుకు పుట్టినిల్లు అశ్వరావుపేట. మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా జిల్లాలో తొలి ఆయిల్ పామ్ మొక్క నాటారు. గత ప్రభుత్వంలో నాకున్న అవకాశంతో అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మించాను. తెలంగాణలో ఈ పంట సాగుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. వంట నూనెలపై దిగుమతి సుంకం పెంచాలని ఢిల్లీ వెళ్లి విజ్ఞప్తి చేశాం. ఈ మేరకు ఇంపోర్ట్ ట్యాక్స్ పెరగటం వల్ల పామాయిల్ గెలల ధర పెరిగింది. రానున్న రోజుల్లో గెలలు ధర టన్ను రూ.20వేలకు పైగా పెరుగుతుంది. దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఈ పంట సాగు చేస్తేనే డిమాండ్ తగ్గుతుంది. భద్రాద్రి జిల్లాలో గిరిజన దళిత రైతులకు పట్టాలు ఉన్నా, లేకున్నా పంట సాగుకు వారిని ప్రోత్సహించాలి. రుణమాఫీ చేసి కాంగ్రెస్ చరిత్రలో నిలిచింది. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి పంట కాలంలో రుణమాఫీ చేసిన సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బీమాతో కాంగ్రెస్ పాలనలో రైతు రాజ్యం ఏర్పడింది. యావత్ దేశానికే తెలంగాణ ఆయిల్ పామ్ హబ్‌గా మారనుంది" అని చెప్పారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, కూనంనేని, రాగమయి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ..

### ఎస్సై కుర్చీలో కూర్చొని పోలీసులకు వార్నింగ్

అధికారం ఉందన్న అహంతో నాగచైతన్య- సమంత విడాకులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకున్నారు. తన వర్గీయులను అరెస్టు చేశారని స్వయంగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి మరి పోలీసులకే వార్నింగ్ ఇచ్చారు. ఆ సమయంలో ఎస్సైని నిలబెట్టి ఆ కుర్చీలో ఆమె కూర్చోవడంతో మరింత వివాదాస్పదంగా మారింది. అసలేం జరిగిందంటే.. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ధర్మారంలో మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య ఆదివారం వివాదం నెలకొంది. దసరా పండుగను పురస్కరించుకుని ధర్మారంలో కొండా సురేఖ అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో రేవూరి ఫొటో లేకపోవడంతో ఆయన వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఫ్లెక్సీని ధ్వంసం చేశారు. దీంతో కోపోద్రేక్తులైన కొండా సురేఖ అనుచరులు.. రేవూరి వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిపై రేవూరీ వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కొండా సురేఖ వర్గానికి చెందిన ముగ్గుర్ని గీసుకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన ఆ ముగ్గుర్ని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై కొండా వర్గీయులు ధర్నా చేశారు. చివరకు సమస్యను పరిష్కరిస్తామని సీఐ మహేందర్ హామీ ఇవ్వడంతో కొండా అనుచరులు ధర్నాను విరమించుకున్నారు.

# అగ్నిపథ్ పథకం పై ప్రశ్నలు లేవనెత్తిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: నాశిక్ లో అగ్నివీర్ లు ఇద్దరు శిక్షణ కాలంలో చనిపోయాక, ఒక సైనికుడి ప్రాణం కంటే మరో సైనికుడి ప్రాణం ఎందుకు ఎక్కువ విలువైనది అని ప్రధాని నరేంద్ర మోడీ, రాజ్ నాథ్ సింగ్ ను ప్రశ్నించారు.అగ్నివీర్ కుటుంబాలకు ఒకే పింఛను, ఒకే రకమైన ప్రయోజనాలు ఎందుకు అందవన్నారు. ఈ అన్యాయంపై తాను పోరాడతానన్నారు. నాశిక్ లో శిక్షణ కాలంలో గోహిల్ విశ్వరాజ్ సింగ్, సైఫత్ షీత్ చనిపోయారు. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి అని కూడా రాహుల్ గాంధీ అన్నారు. అగ్నివీర్ పథకంపై ఈ ఘటన అనేక ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. వారి కుటుంబాలకు పరిహారం సకాలంలో అందుతుందా అన్న అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ఈ విషయంలో విఫలం అయిందన్నారు. ఆయన ఈ విషయాలను ఎక్స్ వేదికగా హిందీలో పోస్ట్ చేశారు.

# కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి..

ఇద్దరు దుర్మరణం చెందారు. మరో 50 మంది తీవ్ర అస్వస్థతతో చికిత్స పొందుతున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో వారిలో ఇద్దర్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి.. ఒకరిని సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు.

# కర్ణాటకంలో రెండో 'రాముడు' ఎవరో?

పౌరాణిక నాటకాల్లో కృష్ణులు చాలా మంది ఉంటారు. కొన్ని సీన్ల వరకు ఒకటో కృష్ణుడు నటిస్తే, మరికొన్ని సీన్లలో రెండో కృష్ణుడు నటిస్తాడు. కర్ణాటక రాజకీయాలు కూడా నాటకాలను మరిపిస్తుంటాయి. పార్టీలు ఏవైనా ముఖ్యమంత్రి పాత్రలు మారుతుంటాయి. గత రాజకీయ చరిత్ర పరిశీలిస్తే గత నాలుగు దశాబ్దాల్లో రెండేళ్లు తక్కువగా ప్రతి కొత్త ప్రభుత్వం అలజడులతోనే బాధ్యతలు స్వీకరించడం పరిపాటి. అవినీతి ఆరోపణలు, రాజకీయ అస్థిరత, నాయకత్వానికి సవాళ్లు, తదితర అంశాలు అస్తవ్యస్థ పాలనకు దారి తీస్తున్నాయి. ఓటర్ల నుంచి స్పష్టమైన తీర్పును సాధించినప్పటికీ సిద్దరామయ్య 16 నెలల ప్రభుత్వం అనేక విధాలైన సవాళ్లు, ఒడిదుడుకులకు గురవుతోంది. 1980లో అప్పటి రామకృష్ణ హెగ్డే ప్రభుత్వానికీ ఇదే గడ్డు పరిస్థితి ఎదురైంది. ఆ తరువాత 1989 94 మధ్య ఐదేళ్లలో ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మారారు. ఇది జనతాదళ్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దారి చూపించింది. మళ్లీ 199499 మధ్యకాలంలో చీలికలు తలెత్తాయి. తరువాత ఎస్ఎం క్రిష్ణ సారథ్యంలో 1999 నుంచి 2004 వరకు కాంగ్రెస్ పాలనా కాలంలో కన్నడ కంఠీరవగా పేరొందిన నటుడు రాజ్‌కుమార్‌ను గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కిడ్నాప్ చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ట తెచ్చిపెట్టింది. ఆ తరువాత బిజెపి సంకీర్ణ ప్రభుత్వం 2004 నుంచి 2008 వరకు పగ్గాలు చేపట్టినా అస్థిరతకు గురై ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. 2008 నుంచి 2013 వరకు ఇండిపెండెంట్ల మద్దతుతో మనుగడ సాగించింది. 2013 నుంచి 2018 వరకు సిద్దరామయ్య నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మరో ఐదేళ్లు సంకీర్ణ ప్రభుత్వంతో ముగ్గురు ముఖ్యమంత్రులు పీఠమెక్కవలసి వచ్చింది.ల 2018 నుంచి 2023 వరకు మార్పులు కొనసాగాయి. ఇప్పుడు అదే చరిత్ర మళ్లీ తిరిగి రాయవలసిన సంకేతాలు కనిపిస్తున్నాయి. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూమి కేటాయింపు కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కూరుకుపోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు ఎదురవుతున్నాయి. ముద్దాయిగా ప్రభుత్వం ప్రజల ముందు తలవంచాల్సి వస్తోంది. రాష్ట్ర నాయకత్వ మార్పు విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోడానికి కొంత సమయం పడుతుందని పార్టీలోని కొందరు చెబుతున్నారు. ఈలోగా అనేక ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. ఈ సమయంలో ప్రతిపక్షాల ఒత్తిడికి తలొగ్గిందన్న అభిప్రాయం రాకూడదని కాంగ్రెస్ అధిష్ఠానం సష్టమైన విధానంతో ఉంటోంది. సుస్థిర ప్రభుత్వం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రయత్నిస్తోంది. అయినా ప్రభుత్వాన్ని కలవరపెడుతున్న అంతర్గత సవాళ్లను ముందు పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. ప్రస్తుత ముఖ్యమంత్రి గౌరవప్రదంగా తప్పుకోవడం మొదట జరగాలి. రెండవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సిద్దరామయ్య ఇదివరకటి నాయకుల కన్నా కాంగ్రెస్ రాజకీయాల్లో తన ప్రత్యేక శైలిని కనబరిచారు. ఆయన వెనుకబడిన వర్గాల్లో అహింద (కన్నడ మైనార్టీ వర్గాలకు, వెనుకబడిన తరగతులకు, దళితులకు సంకేతం) నాయకుడు. రాజకీయంగా బడుగు వర్గాలనన్నిటినీ ఒకే తాటిపైకి తీసుకురాగల సమర్థుడు. అందుకనే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఆయనపై కచ్చితమైన అంచనా వేసింది. ఇవే అంశాలు మళ్లీ ఆయన 2023లో ముఖ్యమంత్రిగా రావడానికి దోహదం చేశాయి. అయితే గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు సిద్దరామయ్య ఉనికికి దెబ్బతీశాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అత్యంత జాగ్రత్తగా వ్యూహాన్ని అమలు చేయడం అవసరం. ఈ నేపథ్యంలో డిప్యూటీ సిఎం డికె శివకుమార్ రేసులో లేకుండా అసలైన వారసుడుగా తనకు తాను భావించుకుంటున్నారు. పార్టీ అధిష్టానం తననే ఎంపిక చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. రాష్ట్రంలో మరికొందరు కాంగ్రెస్ నాయకులు కూడా తాము ముఖ్యమంత్రి పదవికి అర్హత కలిగిన గట్టి అభ్యర్థులమన్న ఆశల పల్లకీలో ఊరేగుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఖరి కీలకమవుతుంది. అధికార కాంగ్రెస్ తనకు తానే ఏమీ చేయలేని సందిగ్ధంలో పడితే, దీన్ని అవకాశంగా తీసుకుని ప్రధాన విపక్షం బిజెపి, అసెంబ్లీలో బలబలాల్లో చీలిక తీసుకురాడానికి ఎత్తుగడలు వేయవచ్చు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంభవించిన ఓటమి నుంచి బిజెపి ఇంకా కోలుకోలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను బిజెపి సాధించగలిగినా 2019 నాటి ఫలితాలతో పోలిస్తే ఆమేరకు అంతగా రాలేనట్టే. రాష్ట్ర బిజెపిలో వర్గరాజకీయాలు బాహాటంగానే బయటపడుతున్నాయి. బిజెపి కేంద్ర నాయకత్వం ఇందులో జోక్యం చేసుకుని మధ్యవర్తిత్వం వహించడానికి ఇష్టపడటం లేదు. మరో ముఖ్య విషయం జెడిఎస్‌తో పొత్తు రాష్ట్ర బిజెపికి సంకటంగానే తయారైంది.

# ఆటపాటలతో అలరించిన అలనాటి విద్యార్థులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఆటపాటలతో అలనాటి విద్యార్థులు అలరించారు. పాఠశాల నాటి ముచ్చట్లతో ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. 21 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదివిన విద్యార్థినీ విద్యార్థులు అందరు కలిసి పూర్వ విద్యార్థుల సమూహం నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ లో గల మాతృశ్రీ విద్యాలయంలో 2003లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏకమై కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేఎన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. భోజరాజు శ్రీనివాస్ సాంబయ్య భూపెల్లి మల్లేష్ ఆరేపల్లి శంకర్ జంగేపల్లి రాజేష్ కే కిషన్ లను మెమొంటో అందజేసి శాలువతో సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే అలనాడు పాఠశాలలో చేసిన అల్లర్లను ఒకే వేదికపై పంచుకున్నారు. ప్రస్తుతం చేసిన ఉద్యోగాలు పనులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులు వారికి ఉన్న అనుబంధంతో ఒక్కొక్కరిని పేరుపేరునా పిలిచి పలకరించారు. ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ముగిసింది. ఈ కార్యక్రమం లో మతిన్ ఖాన్ ( మురాద్ ఖాన్ ) దండే రమేష్ ,గడ్డి సతీష్, ఉప్పుల నాగరాజు ,వహీదా, మంజుల, శ్యామల ,సుమలత, వనిత ,కల్పన, చంద్రమౌళి ,ఆంజనేయులు, మాచర్ల సంతు ,నిమ్మతి శ్రీనివాస్, శ్వేత, అద్వాలమహేందర్, రాజేందర్ ,దండే శారద, బొడ్డుపల్లి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి సకల విజయాలు సిద్ధింప చేయాలి

## పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి






**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:**
తొర్రూరు పట్టణంలోని యతి రాజారావు ప్రాంగణంలో ఓట్స్ వాలంటరీ ఆర్గనైజింగ్ వారు ఏర్పాటు చేసిన రావణా వద కార్యక్రమలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజారామ్మోహన్ రెడ్డి దంపతులు, డా, హనుమాండ్ల రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి సకల విజయాలను సిద్ధింప చేయాలని, ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లి విరవాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. బిఅధర్మం పట్ల ఎవరు నిలబడ్డ అంతం తప్పదని, విలువలతో కూడిన జీవితాన్నీ గడపాలన్నారు . సమాజంలో మహిళలు అసమానతలు లేని జీవితాన్ని గడపాలని, హక్కులలో పురుషులతో పాటు సమానంగా ఉండాలని సూచించారు. శక్తివంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాట పాడాలని సూచించారు బిధర్మస్థాపనకు నిదర్శనంగా విజయాలను అందించే విజయదశమిగా దసర పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు బిదసరా రోజు శుభ సూచికగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు, అనాతి కాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రం ముందంజలో నిలిచిందని, ప్రజా ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శమన్నారుబి బివిజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని, ఆకాంక్షించారు శ్రీ శక్తిని పూజించే ప్రజలందరూ సమాజంలో ఉన్న స్త్రీలందరినీ గౌరవించాలని సూచించారు. విజయదశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం



**ముత్తారం.అక్టోబర్.13.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం పోతారం గ్రామపంచా యతీ కార్యాలయంలో తెలంగాణ భవన,ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు, ఆరోగ్య సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ భాస్కరి తిరుపతి సూచనలతో గ్రామ కార్యదర్శి దివ్య ఆధ్వర్యంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం ఆదివారం నిర్వహించారు.సంక్షేమ బోర్డు ద్వారా లేబర్ కార్డు పొందిన కార్మికునికి 50 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వ హించారు.ప్రతి ఒక్క కార్మికుడు ఈ ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు.లేబర్ కార్డుపైన 22 మందికి ఆదివారం ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రతీ ఒక్క కార్మికుడు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిసి రోజ,ఫ్లోబోటోమిస్ట్ మెరుగు రమ్య,బర్ల కుమార్ తదితరులున్నారు.

## ఆదర్శనగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పి ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు




**ఎండపల్లి, అక్టోబర్13(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని ఆదర్శనగర్ యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను యూత్ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు సామంతుల సాగర్ ఏదుల మణిదీప్ యాదవ్ రేండ్ల కృష్ణ ,రాకేష్ ,విగ్నేష్, సాయి ,లోకేష్ ,లక్ష్మణ్, రాజకుమార్ ,కళ్యాణ్ దీప్, సురేష్ ,రంజిత్,విష్ణు తదితరులు పాల్గొన్నారు

# క్యాన్సర్ వ్యాధి వృద్ధురాలు ఆత్మహత్య

**ధర్మారం, అక్టోబర్ 13 (ది క్రైమ్ న్యూస్):**క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వృద్ధురాలు బావిలోపడి ఆత్మహత్య ధర్మారం మండలంలోని కిలవనపర్తి గ్రామానికి చెందిన నక్క భీమమ్మ (80) అనే వృద్ధురాలు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావిలో దూకి చనిపోయినట్టు తెలిపారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న భీమమ్మ ను ఆసుపత్రులలో చూపించిన వ్యాధి తగ్గకపోవడం వలన ఇంటి దగ్గరలో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మీయ చేసుకున్నదని మృతురాలి కొడుకు నక్క కొమురయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# అవార్డు గ్రహీతలకు మంత్రి శ్రీధర్ బాబు చే సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షణ భారతదేశ 8వ సాహిత్య సమ్మేళనంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన వ్యవసాయ అధికారి, ఆదర్శ రైతు యాదగిరి శ్రీనివాస్ కు దేశవాళీ వరి విత్తనాలను భవితరాలకు అందించాలననే సదుద్దేశంతో చేస్తున్న కార్యక్రమాలకు గాను జాతీయ కర్షకరత్న అవార్డును మరియు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ప్రకృతి వైద్యం తో పాటు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయినందుకు గాను వైద్య రత్న అవార్డును ఏడవ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వీరిద్దరిని మాజి జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కి పరిచయం చేస్తూ, వారు చేసిన సేవలను వివరించడం జరిగింది, అనంతరం మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ అవార్డ్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ వ్యవసాయ సహాయం , వైద్యం అందుబాటులో ఉంచుతూ పేదవారికి అందించడంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని, ప్రస్తుత కాలంలో యువత కూడా సరికొత్త విధానాలతో,వైద్య వ్యవసాయ రంగం వైపు అడుగులు వేయడం శుభ పరిణామనీ, యాదగిరి శ్రీనివాస్ , డాక్టర్ శరణ్య యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు,సేవ కార్యక్రమాలు చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. అనంతరం శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మేకల మారుతి యాదవ్, ప్రసాద్, గోవిందులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధించుకుందాం



**పెద్దపల్లి, అక్టోబర్ 13 ( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికిస్థానికతెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్యయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మరియు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ఉద్యమకారులందరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల సదాశివ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి వేంకటరెడ్డి రవిందర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి మేకల శ్రీనివాస్ ఉప్పుల సదయ్య ఉడుత రాజమ్మ తోగల మల్లయ్య ఉసుకమల్ల శ్రీనివాస్ బాను శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ



**లక్షెట్టిపేట, అక్టోబర్13(క్రైమ్ న్యూస్):**
పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో విజయ దశమిని పురస్కరించుకుని శనివారం సీ ఐ నరేందర్, ఎస్సై సతీష్ ల ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. పట్టణ పురోహితుడు కొత్తపల్లి భరద్వాజ్ శర్మ ముందుగా ఆయుధపూజ అనంతరం వాహనాల పూజ, షమీ పూజ చేశారు.ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ... ప్రతి ఏటా దసరాను పురస్కరించుకొని శక్తి స్వరూపమైన అమ్మ వారికి ఆయుధ, వాహన, శమి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సిఐ, ఎస్సై పోలీస్ సిబ్బందికి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సైలు రామయ్య, రాజయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**
తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని బోయిన్ పేట గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గౌడ వృత్తిలో కొనసాగుతున్న తాటి శంకర్,అనే గీత కార్మికుడు ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయని, తెలిసింది.దీంతో మంథని మండలం లోని బోయిన్ పేట గ్రామ స్తులు చికిత్స నిమిత్తం మంథనిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గీత కార్మికుడు శంకర్ ను పరిశీలించిన వైద్యులు ఆపరేషన్ చేయాలని నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన తాటి శంకర్ అన్ని విధాల ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, మంథని గౌడ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు కోరారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రశాంతి నగర్ లో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయస్వామి ఆలయం లేకపోవడంతో ప్రశాంత్ నగర్ చెందిన నగరవాసులు ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆలయానికి వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కు చెందిన కాలనీవాసులు కంటిపూడి రామకృష్ణ, యు.శ్రీనివాస్, డి.సత్తిబాబు, ఎన్.కృష్ణారావు, వెంకటేశ్వరరావు,జి.వి ఆర్ రెడ్డి, కే.సందీప్ కుమారస్వామి, తిరుపతి గౌడ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ హరీష్ కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ




**ముత్తారం.అక్టోబర్.13.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాదర్ల హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్ భద్రకాళి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం డాక్టర్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,అడవి శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి అనంతరం మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# సంపాదకీయం

## పంటల బీమా ప్రైవేటు లాభాలకే!

పంట రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా.. ఈ మూడు హామీలతో తెలంగాణ రైతన్నకు తోడుగా నిలుస్తానన్న రేవంత్‌రెడ్డి మాట ఒక్కటీ పద్ధతిగా నెరవేర్చనేలేదు. ప్రభుత్వ అకాల నిర్ణయాలు, అరకొరగా వాటి అమలు తీరుతో రైతు చేతిలోంచి పంట కాలం ఎత్తిపోతున్నది. రుణమాఫీ 'ఇచ్చేది ఇచ్చాం' అన్నట్టుగా ఉన్నది. 'భరోసా'నేమో ప్రక్షాళన సాకుతోముందుకుసాగడం లేదు. 'బీమా' ఈ యాసంగి పంటకైనా అనుమానమే అన్నట్టుగా ఉన్నది. నిజానికి ఈ హామీలన్నీ జాగ్రత్తగా పరిశీలించి లబ్ధిదారులకు సకాలంలో అందిస్తేనేతగిన ఫలితాలిస్తాయి. ఎప్పుడైనా ఇయ్యవచ్చు అనుకునేందుకు ఇవి గుత్తేదారుల బిల్లులు కావు. పంట రుణమాఫీ, రైతు భరోసా, పంట ల బీమా.. ఈ మూడింటిలోని మొదటి రెండింటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా నడవవచ్చు. పంట బీమా మాత్రం సకాలంలో ప్రీమియం చెల్లించకపోతే కవరేజీ లభించదు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం అమలుచేస్తున్న పంటల బీమా పథకమే ఓ విచిత్రమైన పద్మవ్యూహం. 2016లో కేంద్రం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' ప్రభుత్వ, ప్రైవే టు కంపెనీల సారథ్యంలో నడుస్తున్నది. దీనితో రైతును బతికిస్తున్నామా లేదా వారిని దోచి బీమా కంపెనీల గల్లా పెట్టె నింపుతున్నామా అనేది ఇప్పటికీ జవాబు లేని ప్రశ్ననే. ఈ 'యోజన' ప్రకారం వరి పంట వేసే రైతు బ్యాంకు నుంచి లక్ష రూపాయలు అప్పుగా తీసుకుంటే రూ.2 వేలు బీమా ప్రీమియం చెల్లించాలి. చిన్న, సన్నకారు రైతులకు సగం ప్రీమియంను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి. అయితే, ఏ సంవత్సరం కూడా ప్రీమియంకు సమానమైన క్లెయిమ్ సొమ్ము కూడా రైతులకు అందడం లేదు. భారీ పంట నష్టాల్లో సైతం ఆ కం పెనీలు లాభాలే మూటగట్టుకున్నాయి. పేరుకే కేం ద్రం నిర్వహణలో ఉన్న ఈ పథకం రైతుకు అసలే మేలు చేయని, ఎవరికీ అర్థం కాని బ్రహ్మపదార్థంలా తయారైంది. అందుకే, దేశంలోని ఏడు ప్రధాన రాష్ట్రాలు ఆ బాధలు పడలేక ఈ పథకానికి దూరంగా జరిగాయి. దేశ ధాన్యాగారంగా పేరు పొందిన పంజాబ్ ఇందులో చేరనే లేదు. బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, ఏపీ, తెలంగాణ, జార?ండ్ ఈ పథకం నుంచి తప్పుకొన్నాయి. దీనివల్ల రైతులకు, ప్రభుత్వానికి భారమే తప్ప ఫలితం లేదనే భావనతో 2020లో నాటి సీఎం కేసీఆర్ తమ రాష్ట్రానికి ప్రైవేటు పైచేయి గల పంటల బీమా వద్దని నిర్ణయం తీసుకున్నారు. 2018లోనే ఆయ న రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు ప్రవేశపెట్టినందువల్ల పంట బీమా అనేది రైతుకు అనవసర ఖర్చుగా భావించి రాష్ట్రాన్ని ఆ పథకం నుంచి తప్పించారు. రుణమాఫీ, భరోసా అనేవి సరాసరి రైతుకు ప్రభుత్వం అందజేస్తే పంట బీమా ప్రీమియం రైతు చెల్లించాలి. ఒకరకంగా ఇది రైతుకు భారమే. అయితే, బీమా పథకంపై అత్యుత్సాహం చూపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రైతు చెల్లించే ప్రీమియంను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ లెక్కన రైతులపై ఎలాంటి ఆర్థికభారం పడకూడదు. కానీ, ఖజానాపై దీని ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. రాష్ట్రంలో ఒక సీజన్ పంటలకు బీమా చేయాలంటే రైతుల నుం చి రూ.1600 కోట్లు వసూలు చేసి, ప్రభుత్వం వాటాగా రూ.2000 కోట్లు కలిపి కేంద్రానికి అప్పగించాలి. కేంద్రం తన వాటా ను కలిపి బీమా కం పెనీలకు చెల్లిస్తుంది. ప్రభుత్వ హామీ ప్రకారం ఒక సీజన్ బీమా కోసం ప్రభుత్వం రూ.3,600 కోట్ల ఖర్చు మోయవలసి ఉంటుంది. ఆరోగ్య, వాహన బీమా మాదిరే ఈ పంటల బీమా ఉంటుంది. అయితే, ప్రమాదాలతో పోల్చి తే పంటలు దెబ్బతినే సందర్భాలు ఏటికేడు పెరిగి పోతున్నాయి. వచ్చే ప్రీమియం కన్నా పరిహారం సొమ్ము ఎక్కువగా చెల్లించే పరిస్థితి రావడంతో బీమా కంపెనీలు విధివిధానాలు కఠినం చేసి క్లెయి మ్ సెటిల్‌మెంట్ నుంచి తప్పించుకుంటున్నాయి. పంట కోతలు కాగానే నష్టాన్ని లెక్కించి రైతులకు రెండు నెలల్లో చెల్లించాలి. పంట నష్టం అంచనా, చెల్లింపులకు చాలా సమయం తీసుకుంటున్నాయి. ఏదో సాకుతో క్లెయిమ్‌లు ఏండ్ల తరబడి పెండింగ్ పెడుతున్నాయి. 2017-18లో రూ.2,282 కోట్ల క్లెయిమ్స్ పక్కన పెట్టడంతో కోర్టు జోక్యం చేసుకోవలసి వచ్చింది. 'పరిహారం చెల్లించలేకపోతే కనీసం రైతుల ప్రీమి యం సొమ్మునైనా వాపస్ ఇచ్చేయండ'ని కోర్టు విసుక్కోవలసి వచ్చింది. ఏటా జరిగే బిడ్డింగ్ ద్వారా పంటల బీమా వ్యాపారాన్ని చేజిక్కించుకునే బీమా సంస్థలు ప్రీమి యం నిర్ణయాల్లో, పరిహార చెల్లింపుల్లో ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నాయి. రైతుకు సాయం చేయాలన్న సంకల్పం పోయి పంటల బీమాను కూడా లాభాల పంటగానే అవి చూస్తున్నాయి. 2016 నుంచి ఏ ఒక్క సంవత్సరం కూడా బీమా కంపెనీలు ప్రీమియంను మించి న క్లెయిమ్స్ చెల్లించలేదు. 2016-17లో దేశవ్యాప్తంగా ప్రీమియం మొత్తం రూ.21,950 కోట్లు కాగా రూ.16,827 కోట్లు మాత్రమే పంట నష్టంగా రైతులకు చెల్లించాయి. 2021-22 విషయానికి వస్తే బీమా సొమ్ముగా రూ.27,901 కోట్లు పొందిన కంపెనీలు రూ.5,761 కోట్లు మాత్రమే పరిహారంగా నిర్ధారించాయి. పంట బాగా పండితే రైతు కూడా బీమా సొమ్ము కోసం ఎదురుచూడడు. పంట చేతికిరాని సందర్భాల్లో ప్రీమియం వసూలుచేసిన కంపెనీ ముఖం చాటేస్తే బీమాకు అర్థమే లేదు. పంట నష్టాన్ని నిర్ధారించడానికి కంపెనీలు పాటిస్తున్న విధానాలు ఘోరంగా ఉన్నాయి. ఎవరి పంటను వారికి లెక్కేయకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని నష్టాన్ని లెక్కిస్తారు. గ్రామం మొత్తంలో 33 శాతం పంట దెబ్బ తింటే నష్టంగా పరిగణిస్తారు. గత మూడేండ్ల పంట దిగుబడిని సగటుగా తీసుకొని దానికన్నా 33 శాతం తక్కువ పంట వస్తే పరిహారానికి అర్హతగా ప్రకటిస్తారు. తమ రెవెన్యూ, వ్యవసాయ శాఖల ద్వారా ప్రభుత్వాలు సేకరించిన లెక్కలను వారు అంగీకరించరు. పంటల పరిశీలన, దిగుబడి గణాంకాలన్నీ బీమా కంపెనీ సిబ్బందియే చేపడుతుంది. వారి సిఫారసు మేరకే క్లెయిమ్ సెటిల్‌మెంట్ ఉంటుంది. రైతుకిచ్చిన హామీలు ఎక్కడికక్కడే ఉండగా, పంటల బీమా ఈ ప్రభుత్వంతో సాధ్యపడేనా అనే అనుమానం కలగకమానదు. కచ్చితంగా చేసి తీరుతామనుకుంటే ఇప్పటికే బీమాను అమలుచేస్తున్న రాష్ట్రాల అనుభవాలను గమనించి ముందడుగువేయాలి.

# కాలేయ వ్యాధులకు దూరంగా ఉండాలి



### ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి

### జులై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం

న్యూఢిల్లీ : ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటిస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటిస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే 2011లో జులై 28వ తేదీని ప్రపంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జులై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము.హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు.కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# దామగుండం మాకో భావోద్వేగం

'దామగుండం' అంటే మాకో భావోద్వేగం! ఒక్క మాటలో వర్ణించలేని ప్రకృతి సృష్టించిన అద్భుతమది. గలగలపారే సెలయేర్లు.. పక్షుల కిలకిలరావాలు.. పచ్చని చెట్లు.. ఇలా ఒక్కటేమిటి దామగుండమంటే ప్రకృతి రమణీయత. ఓ వైపు ప్రకృతి నిలయం దామగుండం.. మరోవైపు అధ్యాత్మిక కేంద్రం రామలింగేశ్వరుడి క్షేత్రం.. మా జీవితాలతో విడదీయరాని అనుబంధంగా అల్లుకుపోయాయి. నా చిన్నతనంలో అమ్మమ్మ వాళ్ల ఊరు బాకాపురం వెళ్తే కుటుంబమంతా కలిసి దామగుండానికి వెళ్లేవాళ్లం. ఆ ప్రకృతి అందాలను చూసి పరవశించిపోయేవాళ్లం. దామగుండం వెళ్తే సర్వరోగాలు నయమవుతాయని మా అమ్మమ్మ అంతమ్మ చెప్పేది. ఏటా రామలింగేశ్వరుడి జాతర కన్నుల పండువగా జరిగేది. అక్కడి ప్రజలు దామగుండం, రామలింగేశ్వరుడి దర్శనం తర్వాతే ఏ కార్యక్రమమైనా ముందటేసుకుంటారు. దామగుండంలో వీచే గాలుల మాదిరిగానే అక్కడి ప్రజల మనసులూ స్వచ్ఛమైనవే. దామగుండం ముచ్చట్లు చెప్పుకుంటూపోతే ఇప్పట్లో ఒడువదు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరాక జరుగుతున్న కొన్ని పరిణామాల నేపథ్యంలో భవిష్యత్తులో దామగుండం కనుమరుగవుతుందేమోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర సర్కార్ ప్రకటించినప్పటి నుంచి జరగనున్న విధ్వంసం తలచుకుంటేనే భవిష్యత్తులో జరిగే దుష్పరిణామాలు కండ్లముందు కనిపిస్తున్నా యి. నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటు వెనుక దేశ ప్రయోజనాలే ఉండొచ్చు. కానీ, మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతున్న ఈ రోజుల్లో ప్రకృతి ప్రసాదించిన దామగుండం అటవీ క్షేత్రాన్ని దహించివేయడం ఎందుకు? నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు దామగుండం లాంటి ప్రాంతం ఏ మాత్రం సరికాదు. ఈ కేంద్రం ఏర్పాటుతో ఇక్కడి ప్రకృతి విధ్వంసమవుతుంది. రాడార్ కేంద్రం ఏర్పాటుతో సానిక ప్రజలు రేడియేషన్ ప్రభావానికి గుర వుతారు. ఈ విషయాన్ని ప్రభుత్వాలు కొట్టిపారేస్తున్నప్పటికీ ఇది ముమ్మాటికీ నిజం. రాడార్ కేంద్రం వల్ల ఒక్క దామగుండమే కాదు, పక్కన ఉన్న అనంతగిరి అడవులు కూడా విధ్వంసం అవుతాయి. ఎన్నో అరుదైన జంతుజాతులు అంతరించిపోతాయి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటూ అంతర్జాతీయ స్థాయిలో తీర్మానాలు చేస్తున్న ఈ రోజుల్లో.. జీవవైవిధ్యానికి కేరాఫ్‌గా ఉన్న దామగుండాన్ని ఇలాంటి రాడార్ కేంద్రాలకు కేటాయించటం ప్రకృతి పట్ల పాలకుల అవగాహనారాహిత్యాన్ని తెలియజేస్తున్నది. రాడార్ కేంద్రం ఏర్పాటుతో దామగుండం ఆంక్షల వలయంలోకి వెళ్తే మా ప్రాంత ప్రజ లు కొలిచే రామలింగేశ్వరుడి దర్శనం దొరుకుతుందా? అన్న భయం నన్ను వెంటాడుతున్నది. 2009లోనే రాడార్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాడార్ అంశం తెరపైకి రాలేదు. కేంద్ర ప్రయత్నాలను నాటి కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకోవడమే దానికి ప్రధాన కారణం. మార్పు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాడార్ ప్రాజెక్టుకు సంబంధించిన కీలక దస్త్రాల దుమ్ము దులిపి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2024 జనవరి 24న సీఎం రేవంత్‌రెడ్డితో నేవీ అధికారులు భేటీ అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశా రు. దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1,174 హెక్టార్ల అటవీ భూమిని అధికారికంగా నేవీకి అప్పగించారు. నేవీ అధికారులతో భేటీ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాడార్ కేంద్ర ప్రాజెక్టుకు అడ్డంకులన్నీ తొలగిపోయాయి. ఓ వైపు చేసేది చేస్తూనే మరోవైపు తమకేం తెలియదని గత ప్రభుత్వం పై నిందలు మోపు తూ కాంగ్రెస్ పాలకులు చేతులు దులుపుకుంటున్నారు. పర్యావరణ విధ్వంసంలో తెలంగాణ ప్రభుత్వం భాగం కాకూడదంటే తక్షణమే ప్రాజెక్టుపై పునరాలోచన చేయాలి. భూముల బదలాయింపు ఒప్పందాలను రద్దుచేసుకోవాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కూడా పోరాడేందుకు వెనుకాడకూడదు. 'లేదు, మేం ఇలాగే రాజకీయాలు చేస్తూ కాలం వెళ్లదీస్తామ'ని చూస్తే ఈ ప్రాంత బిడ్డలు చూస్తూ ఊరుకోరు. మరో పోరాటానికి సిద్ధమవుతారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో చాటిన చైతన్యాన్ని, పోరాట స్ఫూర్తిని మరోసా రి గట్టిగా చాటిచెప్తాం. 'సేవ్ దామగుండం' అనే ఏకైక నినాదంతో జరుగుతున్న ఉద్యమా న్ని మరింత ముందుకు తీసుకువెళ్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి మా భావోద్వేగాలతో ముడిపడి ఉన్న దామగుండాన్ని రామలింగేశ్వరుడి సాక్షిగా రక్షించుకుంటాం.

# బిఆర్‌ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

### ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.


# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్ : వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్ల లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నా రని వెల్లడించారు. ఎన్‌డీఎస్‌ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్‌ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వాలంతం

యాదాద్రి : విష్ణుమూర్తి యొక్క దశావతారాలలోని 4వ అవతారమే నరసింహస్వామి అవతారం. నృసింహ జయంతి వైశాఖ శుక్ల చతుర్ధతి నాడు జరుపుకొంటారు. నరసింహస్వామి రూపంలో దేహం మానవ రూపం, తల సింహం రూపంలో అవతరించిన దేవుడు.నృసింహస్వామి మాహా శక్తి వంతమైన అవతారంగా చూడాలి. ఇదే రోజున విష్ణుమూర్తి హిరణ్యకశిపుడిని సంహరించి, ధర్మాన్ని నిలబెట్టాడు కాబట్టి నృసింహ జయంతిని వేడుకగా జరుపుకొంటారు. నృసింహ జయంతి వృత్తాంతం ప్రకారం ప్రహ్లాదుడి కోసం ఆయనజన్మించారు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు. సాధు పరిరక్షణ కొరకు, దుష్టశిక్షణ కొరకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరిస్తాడు. అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారు. వానిలో అతి ముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారము. మహాలక్ష్మిని సంబోధించే 'శ్రీ' పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. హిరణ్యకశ్యపుడిని అంతమొందించి, ప్రహ్లాదుడినికాపాడే లక్ష్యంతో ఈ అవతారం ఏర్పడింది.




ఆధ్యాత్మికం



# బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్

## బాలయ్య జన్మదినం సందర్భంగా స్పెషల్


ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేక అభిమానులుంటారు. అలాంటి వాటిలో ఒకటి బాలకృష్ణ- బోయపాటిల కాంబో. వీళ్లిద్దరి సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. గతంలో వీళ్లిద్దరు కలిసి చేసిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు నాలుగోసారి ఈ మాస్ కాంబో రిపీట్ కానుంది.బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఆయనకు విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయపాటితో సినిమాను అధికారికంగా ప్రకటించారు. 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట దీని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీనికి సీక్వెల్ ఉంటుందని బోయపాటి గతంలో చెప్పిన విషయం తెలిసిందే. 'అఖండ'నా లేదంటే కొత్త సినిమానా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల ఈ సీక్వెల్ గురించి బోయపాటి మాట్లాడుతూ.. ఎన్నికల హడావిడి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల హడావిడంతా అయిపోయింది కాబట్టి దీని గురించే ప్రకటన చేశారా అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. అందులో బాలయ్య మాస్ లుక్‌లో ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.




# విడుదల తేదీ ప్రకటించిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్‌తో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో గేమ్‌ఛేంజర్ (%+ఖఎవ ఎష్ట్ఖుఅస్త్రవతీ%) ఒకటి. టాలీవుడ్? స్టార్? హీరో రామ్? చరణ్ (%=ఖఎ జష్ట్ఖుతీఖఅ)??%, తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ (%బాష్ట్ఖుఅస్ఖుతీ%) కాంబోలో ఈ సినిమా రానుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మొదట ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. అయితే డిసెంబర్‌లో పుష్ప సినిమా ఉండడం.. మరో వైపు క్రిస్మస్ కంటే సంక్రాంతి బెటర్ అని చిత్రబృందం భావించడంతో ఈ చిత్రం క్రిస్మస్ నుంచి సంక్రాంతికి రాబోతున్నట్లు ప్రకటించింది. అయితే సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర రానున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాను గేమ్ ఛేంజర్ కోసం వాయిదా వేసుకున్నారు. దీనిపై నిర్మాత దిల్ రాజు కూడా వీడియో రూపంలో అధికారిక ప్రకటన ఇచ్చాడు.





## అమెరికాలో విజయ్ సందడి

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ అమెరికాలో సందడి చేశారు. ఈ యంగ్ హీరోకు అంతర్జాతీయ స్థాయిలో అభిమానులున్న సంగతి తెలిసిందే. అమెరికన్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు. విజయ్ ను చూసిన అక్కడి అభిమానులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'అమెరికా లో విజయ్ క్రేజ్' అంటూ నెటిజన్లు వాటిని షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఫ్యామిలీ స్టార్'తో పలకరించిన ఆయన త్వరలోనే మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఓ చిత్రం తెరకెక్కుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో విజయ్ (÷ఎతితీజా ఆ।ల।సజీనీనిటజీ) గూఢచారి పాత్రలో కనిపించనున్నాడు. అలాగే రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. వీటితో పాటు రాహుల్ సంకృత్యాన్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా ఇది రానుంది.

# నార్నె నితిన్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు

శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై తీస ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్ , సంపద హీరో హీరోయిన్లుగా శతమానంభవతి వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన సతీష్ వేగేశ్నదర్శకత్వంలో ప్రముఖ నిర్మాత చింతపల్లి రామారావు నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు. అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యూ సర్టిఫికెట్ పొందటంతో పాటు, సెన్సార్ సభ్యుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ.. ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలు ఉన్నాయన్నారు. అలాగే మా దర్శకుడు సతీష్ వేగేశ్న మంచి అభిరుచి ఉన్న డైరెక్టర్‌గా పేరుందని.. ఆయన ఈ చిత్రాన్ని రూపొందించిన విధానం ప్రతి ఒక్కరిని ఎంటర్ టైన్ చేస్తుందని అన్నారు. అలాగే మా సినిమా ఇటీవలే సెన్సార్ సభ్యుల ప్రశంసలతో జ ం సర్టిఫికెట్ పొందడం సంతోషంగా ఉందని.. చిత్రాన్ని త్వరలో విడుదల చేస్తామని అన్నారు. నార్నే నితిన్, సంపద, రావు రమేష్, నరేష్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి, సరయు, రమ్య, ప్రియ మాచిరాజు, భద్రం, ఆనంద్, జబర్దస్త్ నాగి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: కైలాష్ మీనన్, కెమెరా: దాము నర్రావుల, ఎడిటర్: మధు, పాటలు: శ్రీమణి, పబ్లిసిటీ డిజైనర్: ఈశ్వర్, పి అర్ ఓ:బి. వీరబాబు, సమర్పణ: రంగాపురం రాఘవేంద్ర, మురళీ కృష్ణ చింతలపాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:అఊ. ÷ఎ. శర్మ, రాజీవ్ కుమార్, నిర్మాతలు: చింతపల్లి రామారావు, ఎమ్.సుబ్బారెడ్డి, కథ,స్క్రీన్ ప్లే దర్శకత్వం: సతీష్ వేగేశ్న



## ఫిల్మ్ సిటీతో అనుబంధం చెప్పలేనిది

ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఇక లేరన్న వార్త విని ఎంతో బాధపడినట్లు హీరో విజయ్ సేతుపతి తెలిపారు. తన తాజా చిత్రం 'మహారాజ' ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఆయన.. రామోజీ ఫిల్మ్‌సిటీతో తనకు ఎంతో అనుబంధముందని చెప్పారు. 'హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు జ్ఞాపకాలు ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. అది చూశాక ఒక్క వ్యక్తి ఇంత సాధించగలడా అనిపించింది. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి ఆశ్చర్యపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం.

# లొకేషన్‌లో ఆయన కొత్తగా కనిపిస్తున్నారు

దాదాపుగా పదేళ్ల క్రితం మలయాళంలో 'పట్టం పోలే' సినిమాతో హీరోయిన్ అయ్యింది మాళవిక మోహనన్. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్‌తో 'పేట', విజయ్‌తో 'మాస్టర్'. ధనుష్‌తో 'మారన్' సినిమాల్లో నటించింది. హిందీలో కూడా ఓ సినిమా చేసింది. కానీ.. తెలుగులో మాత్రం సినిమా చేయలేదు. తాజాగా ప్రభాస్ 'రాజాసాబ్'తో తెలుగులో ఛాన్స్ కొట్టేసింది. ఇటీవల చెన్నయ్‌లో జరిగిన ఓ ప్రైవేటు ఈవెంట్‌లో తన తాజా తెలుగు సినిమా గురించి మాట్లాడింది మాళవిక 'నేను సౌత్‌లో అన్ని భాషల్లో చేశాను.. తెలుగులో తప్ప. మంచి పాత్ర దొరికితే తెలుగులో కూడా చేయాలనే కోరిక బలంగా ఉండేది. టాలీవుడ్ ఆఫర్ కోసం ఆశగా ఎదురు చూశా. ఏకంగా పాన్‌వరల్డ్ స్టార్ ప్రభాస్‌తో చేసే ఛాన్సే వచ్చేసింది. 'రాజా సాబ్' ఆఫర్ నాదగ్గరకు వచ్చినప్పుడు నమ్మలేకపోయా. ఇప్పటికీ ఇది కలగానే అనిపిస్తోంది. 'ఈ సినిమాతో నీ స్థాయి పెరిగింది' అని పలువురు అంటుంటే చాలా ఆనందంగా ఉంది. 'రాజా సాబ్' ఓ భిన్నమైన సినిమా. ప్రభాస్ నుంచి ఇలాంటి కథను ఎవరూ ఊహించరు. లొకేషన్‌లో ఆయన కొత్తగా కనిపిస్తున్నారు. మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహించిన దర్శకుడు మారుతిగారికి థ్యాంక్స్' అని తెలిపింది మాళవిక మోహనన్.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com